పత్రికాప్రకటన                                                                 కాకినాడ, ఆగస్టు 27, 2018.

**సెప్టెంబర్ 1వ తేదీన ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా**

సెప్టెంబర్ 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాకినాడ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా సోమవారంనాడు పరిశీలించారు. కాకినాడ నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భాగంగా ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాలైన సర్పవరం జంక్షన్, బోట్ క్లబ్ ఏరియా, భానుగుడి సెంటర్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, రాజా ట్యాంక్, ఆనంద భారతి, కల్పనా సెంటర్, కోకిలా సెంటర్ ప్రాంతాలను కలక్టర్ కార్తికేయ మిశ్రా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జి కమీషనర్ కె.రమేష్, మున్సిపల్ ఎస్ఇ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )